# తుది పలుకు

## నీవు వెలుపట ఉండి లోపలికి చూస్తున్నట్టయితే

“ఆత్మయు పెండ్లి కుమార్తెయు ‘రమ్ము’ అని చెప్పుచున్నారు; వినువాడును ‘రమ్ము’ అని చెప్పవలెను; దప్పిగొనిన వానిని రానిమ్ము; ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము” (ప్రకటన 22:17).

నీవు ఎక్కడున్నావ్? నీవు క్రీస్తులో ఉన్నవా లేక ఆయనకు వెలుపలనున్నావా? “నేను వెలుపల నిలిచి లోపలికి చూచేదానికంటే, లోపల నిలిచి వెలుపలికి చూస్తాను” అనే పల్లవిని నీవు వినియుండవచ్చు. ఈ వచనం చెరసాలకు సంబంధించిందైతే, నేను దానితో ఏకీభవిస్తాను – లోపల ఉండి వెలుపలికి చూచేదానికి బదులు, నేను వెలుపల నిలిచి లోపలికి చూస్తాను! ఏదియెలాగున్నా, అంశం క్రీస్తు సంఘమైతే మాత్రం ఏ ఆక్షేపణ లేకుండ నేను దాన్ని గానం చేస్తాను – నేను లోపల నిలిచి వెలుపలికి చూడ గోరతాను!

సంఘానికి సంబంధించిన లేఖన భాగాలు క్రొత్త నిబంధననుండి ఆలోచించిన మీదట, నాకులాగే నీవు కూడా తప్పక నమ్ముతావు. “సంఘము” కొరకైన దేవుని నమూనాను ధ్యానించిన మీదట, అందులో భాగమైయుండి, దాని లోపల నిలిచి వెలుపలికి చూడగోరని వారెవరుంటారు?

నీవు సంఘం వెలుపట నిలిచి లోపలికి చూస్తున్నట్టయితే, ఇక్కడనుండి నీవు మరి ఎక్కడికి వెళ్లబోతావు? సంఘంలో ఎలా ప్రవేశిస్తావు లేక క్రీస్తు శరీరంలో అవయవ మౌతావు?

ప్రభువైన యేసు మనలను తన సంఘానికి చేర్చుతాడు. మత సంబంధమైన అర్థంతో, నీవు దానిలో చేరలేవు. మొదటి శతాబ్దంలో తన వాక్యం అంగీకరించి, దానికి లోబడినవారిని చేర్చినట్టు (అపొ. 2:47), ఆయన నిన్నును తన సంఘంలో ఆనందంతో చేర్చగలడు. వాక్యమందు చిత్రింపబడిన యేసునందు వారు విశ్వసించారు (అపొ. 2:41;

రోమా 10:17), అనుదిన జీవితంలో క్రీస్తును వెంబడించే స్థిరమైన తీర్మానంతో వారు మారుమనస్సు పొందారు (అపొ. 17:30, 31), తమ హృదయములో క్రీస్తునందున్న విశ్వాసాన్ని (రోమా 10:10) స్థిరపరుస్తూ, యేసు దేవుని కుమారుడని తమ పెదవులతో ఒప్పుకున్నారు, మరియు వారి పాపముల క్షమాపణ నిమిత్తము క్రీస్తులోనికి ముంచడం ద్వారా వారు బాప్తిస్మం పొందారు (రోమా 6:3; అపొ. 2:38; 22:16). ప్రకటింపబడిన వాక్యమునకు లోబడినప్పుడు, క్రీస్తు ప్రభువు వారిని తన సంఘానికి చేర్చాడు (అపొ. 2:47). వారేమి చేశారో నీవు దాన్ని జరిగించు, క్రీస్తు ప్రభువు వారికి ఏమి చేశాడో నీకు అది చేస్తాడు. మొదటి శతాబ్దంలో వారిని క్రైస్తవులుగా చేసిన ఆ సువార్తయే నేడు నిన్నును క్రైస్తవునిగా చేస్తుంది.

క్రైస్తవుడవుగా ఎలా కావాలో ఎరిగినా, మొదటిగా ఏ మెట్టు తీసికోవాలో తెలియనట్లయితే, నీకు సమీపంగా ఉన్న సువార్తికుని కలిసికో. నీ టెలిఫోన్ డైరెక్టరీలో క్రీస్తు సంఘం పేరుతోనున్న నెంబరుకు ఫోన్ చేయి. తాను సంతోషంగా నీకు సహాయం చేస్తాడు. దైవ ప్రేరేపితమైన తన వాక్యం ద్వారా ప్రభువు యిచ్చిన రక్షణ మర్గానికి తప్ప మరి దేనితో స్థిరపడకు. ఆయన వాక్యానికి లోబడునప్పుడు, నీ పూర్ణహృదయాన్ని క్రీస్తుకు సమర్పించు, ఆయన నిన్ను తన శరీరానికి చేర్చుతాడనే అభయము నీవు కలిగి యుండవచ్చు. అప్పుడు, క్రీస్తుకు నీవు లోబడిన తరువాత, ఆయన సంఘంగా నీవు ఆయన కొరకు బ్రతుకు. నీకు సమీపంగా క్రీస్తు సంఘం లేకున్నట్టయితే, ప్రక్క పేజీలోని అడ్రసుకు వ్రాయి, నీకు సహాయపడేలా మీ ప్రాంతంలో ఎవరో ఒకరిని నీవు కనుగొనేలా సహాయపడతాం.

ప్రభువైన యేసు నిర్మించిన సంఘాన్ని గూర్చి నీవు యింకను తెలిసికొనగోరితే, ప్రక్కనున్న అడ్రస్‌కు వ్రాయి, ఉచిత బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులో నిన్ను చేర్చుతాం. దయచేసి వెలుపల నిలిచియుండి లోపలికి చూడకు; నేడు సమృద్ధియైన జీవమును, రాబోయే లోకంలో నిత్యజీవమును నీవు అనుభవించునట్లు క్రీస్తు ప్రభువు నిన్ను తన మహిమగల సంఘంలో చేర్చుకొననిమ్ము.